జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 31 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 312 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## సెప్టెంబరు 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు
- దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు
- ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారు

## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను..


# రతనాల సీమ చేస్తా

- ప్రపంచంలో ఉన్న టెక్నాలజీనంతా కుప్పంకు తెస్తా
- సీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్
- కుప్పం నుంచి ఏడు సార్లు గెలిపించిన ప్రజలను మరచిపోను
- అబద్దాల చెప్పడంలో వైసీపీ దిట్ట
- పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం చంద్రబాబు



**కుప్పం**

రాయలసీమను రాళ్ల సీమ కానివ్వనని.. రతనాల సీమ చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కృష్ణా జలాలను 738 కిలో మీటర్ల మేర కాలువలద్వారా కుప్పం పరమసముద్రానికి తెచ్చారు. ఈ సందర్భంగా శనివారం అక్కడ జలహారతి ఇచ్చే కార్యక్రమంలో సీఎం పాల్గొని రైతులతో ముట్టడించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీల నిర్మాణంతో గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి మారింది. అందుకే శతాబ్దాలు గడిచినా... కాటన్ దొరను గోదావరి ప్రజలు ఇంకా మరువలేదు. అలాగే రాయలసీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్. పశువులను కాపాడుకోవడానికి రైళ్లల్లో నీళ్లు తెప్పించాల్సిన దారుణమైన కరవు రాయలసీమలో ఉండేది.. అప్పుడే చాలా బాధపడ్డాను.. ఈ పరిస్థితి మార్చాలనుకున్నా. అందుకే 1999లో హంద్రీ%-%నీవాకు శంకుస్థాపన చేశాను. శ్రీశైలం మల్లన్న దగ్గరున్న జలాలను కుప్పం మల్లన్న వద్దకు చేర్చాం. 2014%-%19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. 2019%-%24 మధ్య కాలంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ. 2000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. సెట్టింగులు వేశారు.. - మిగతా3లో



## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు

- ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి
- "ప్రపంచం వేగంగా మారుతోంది
- అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి
- మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉంది
- మోదీ చైనా పర్యటన వేళ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు

- అమెరికా యూదు కమిటీ
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు
- భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని
- రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోంది



## జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

- రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏకంగా 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి
- ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం
- ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు.

# ఈ కూటమి చాలా కాలం ఉండాలి



- సినిమా నటుల్లోనూ రగిలే అగ్నిగుండాలు ఉంటాయి: డిప్యూటీ సీఎం పవన్
- సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టా
- మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి
- ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నాం
- ప్రజలు బాగుండాలని కోరుకుంటాం..
- ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నాం

**విశాఖపట్నం**

సగటు మనిషి కోపం నుంచి పుట్టిందే జనసేన అని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో నిర్వహించిన 'సేనతో సేనాని' సభలో ఆయన మాట్లాడారు. ఈ 11 ఏళ్ల ప్రయాణంలో కుటుంబం, సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టానని తెలిపారు. అందుకే వందశాతం స్ట్రైక్ రేట్‌తో దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. తగిలిన ఎదురు దెబ్బలు మరింత రాటుదేల్చాయి.. ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నామని తెలిపారు. వీరమహిళల సేవలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి సభకు వచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. "కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్ధానం కిడ్నీ బాధితుల - మిగతా3లో



## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలి
- అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుంది
- అంతరాయం కలిగించవలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలి

## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

- కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదు
- ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసు
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- పోలవరం పనులు సరైన, సక్రమమైన పద్ధతుల్లో జరగడం



**గుంటూరు**

కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదని.. ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసుని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లు ఉంది చంద్రబాబు వ్యవహారం. పని చేసేది ఒకరు.. క్రెడిట్ పొందేది మరొకరు. క్రెడిట్‌ను దొంగిలించగలిగిన సమర్థుడు చంద్రబాబు ఆరితేరారు. కుప్పానికి మొన్న నీళ్లు ఇచ్చానని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, 1989 - మిగతా3లో



## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది

ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే.

రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది.

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం



కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం

"విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి

ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం

ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్‌మూన్..!

# ఈసారి భారత్‌లో కనిపిస్తుందా?

ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపురంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్'గా పిలుస్తారు. భారతదేశం సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనుంది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఏ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్రగ్రహణం మార్చి 14న ఏర్పడగా.. అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలాచోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిషపండితులు పేర్కొంటున్నారు. గ్రహణం నేపథ్యంలో ఆలయాలు మూతపడనున్నాయి. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి రాత్రి 8:58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9:57 గంటలకు మొదలవుతుంది. ఇక సంపూర్ణ గ్రహణం రాత్రి 11:30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ సూరగ్రహణం రాత్రి 12:52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1:56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2:55గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణ గ్రహణం 82 నిమిషాలు ఉంటుంది. సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో చంద్రుడు ఎరువు వర్ణంలోకి మారిపోనున్నాడు. భూమి నీడ (ఉంబ్రా)లో పూర్తిగా చంద్రుడు ఉంటాడు. ఈ సమయంలో భూమి వాతావరణం సూర్యకాంతిని వడపోస్తుంది. ఎరుపు రంగు కాంతి మాత్రమే చంద్రుడిపై పడుతుంది. దాంతో చంద్రుడు ఎరుపుగా కనిపిస్తాడు. దీన్నే బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. ఈసారి చంద్రుడి గ్రహణ తీవ్రత 1.362గా ఉండడంతో చంద్రుడు మరింత లోతుగా భూమి



నీడలోకి వెళ్లి, మామూలు కన్నా బాగా ఎరుపు రంగులో మెరుస్తాడని నిపుణులు చెబుతున్నారు. ఈ సారి ఈ గ్రహణం భారతదేశవ్యాప్తంగా కనిపిస్తుంది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో సంపూర్ణంగా చూడవచ్చు. బ్యాంకాక్, బీజింగ్, హాంగ్‌కాంగ్, సిడ్నీ వంటి నగరాల్లోనూ మొత్తం గ్రహణ దశలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో చంద్రుడు నెమ్మదిగా ఎరుపు రంగులోకి మారతాడు. ఈ చంద్రగ్రహణాన్ని చూడవచ్చని నిపుణులు తెలిపారు. నేరుగా కళ్లతో నేరుగా చూసినా ఎలాంటి సమస్య ఉండదని.. ఇందులో అతినీల లోహిత కిరణాలు ఉండవు, కావున స్పెషల్ గ్లాసులు అవసరం లేదని చెబుతున్నారు. గ్రహణం నేపథ్యంలో భారత్‌లోని ఆలయాలు మూసివేయనున్నారు. సూతకాలం కారణంగా పూజలు, శుభకార్యలు జరుగవు. పండితుల అభిప్రాయం ప్రకారం ఇది 'రాహుగ్రస్త చంద్రగ్రహణం' కావడంతో రాహు-కేతు శాంతి పూజలు, హనుమంతుడికి ప్రత్యేక పూజలు, విష్ణు సహస్రనామం, దుర్గ చాలీసా వంటి మంత్రపఠనాలు శుభప్రదమని పండితులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో ఆహారం, పానీయాలు తీసుకోకూడదని.. గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గ్రహణం పూర్తయిన తర్వాత స్నానం చేసి శుద్ధి జరుపుకోవడం, దానాలు చేయడం శుభప్రదంగా తెలిపారు.

# జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

**న్యూఢిల్లీ :** ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోడీతోనే ఉన్నారు. మరి ఈ పర్యటనలో భాగంగా జరిగిన కీలక ఒప్పందాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు. రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు. ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్-జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో



పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు.

**ఖనిజాలతో ఎంతో మేలు**


జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకు న్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం-జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం- పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఇఎ)తో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం (ఓసీఅ) కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.




## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు



**ఇంటర్నెట్‌డెస్క్:** దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు" అని మంత్రి పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు



**న్యూయార్క్:** రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయడం వల్లే.. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం చేయగలుగుతోందని ఇటీవల అమెరికా ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవరో పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే శ్వేతసౌధం సలహాదారుడు చేసిన వ్యాఖ్యలను అమెరికా అమెరికా యూదు కమ్యూనిటీ ఖండించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు అని, భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని యూద వర్గం పేర్కొన్నది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోందని, దాని వల్లే ఆ దేశం ఉక్రెయిన్‌తో పోరాడుతున్నట్లు శ్వేతసౌధ వాణిజ్య సలహాదారు పీటర్ నవరో ఆరోపించారు. దీంతో అమెరికా, భారత్ మధ్య అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జువిష్ అడ్వకసీ గ్రూపు స్పందిస్తూ.. భారత్‌పై అమెరికా అధికారులు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. భారత్ ప్రతిష్టను దిగజార్చే రీతిలో ఆ వ్యాఖ్యలు ఉన్నట్లు యూదు గ్రూపు ఆరోపించింది. పుతిన్ యుద్ధ నేరాలకు భారత్‌ది బాధ్యత కాదు అని, అమెరికాతో భారత్‌కు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నదని ఆ గ్రూపు తెలిపింది. విలువైన ఆ బంధాన్ని మళ్లీ గాడిలో పెట్టాలని యూదు గ్రూపు పేర్కొన్నది.

## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

**ఇంటర్నెట్ డెస్క్:** పార్లమెంటులో తరచూ అంతరాయం కలిగించడం వల్ల సభ్యులకే నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వానికి కాదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలన్నారు. గొడవలు, అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుందన్నారు. అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలని యువ ఎంపీలకు కేంద్ర మంత్రి సూచించారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ" అన్న అంశంపై కర్ణాటక హైకోర్టు న్యాయవాదులు ఏర్పాటు చేసిన సభలో రిజిజు మాట్లాడుతూ.. "సభలో గందరగోళం సృష్టించడం తప్పితే చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతపై ఒత్తిడి తేవాలి. సభలో అంతరాయం కలిగిస్తే సభ్యులకే నష్టం. ప్రభుత్వానికి కాదు. అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంది. చివరకు సభ్యులే నష్టపోతారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలను ప్రస్తావించిన రిజిజు.. చర్చల్లో పాల్గొనాలని విపక్ష పార్టీలకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. సభా కార్యకలాపాలకు సంబంధించి ప్రతిరోజు ఉదయమే జాబితా సిద్ధమవుతుందని, ఏయే అంశాలు చర్చించాలి, ఎంత సమయం అనే విషయాన్ని ముందస్తుగా నిర్ణయిస్తారన్నారు. కానీ, నేతల సూచనల మేరకు ఆయా విపక్ష పార్టీ సభ్యులు సభలో నడుచుకుంటారని, తద్వారా అంతరాయం కలిగిస్తారని అన్నారు. ఈ విషయంపై యువ ఎంపీలు ఆలోచన చేయాలని, చర్చల్లో పాల్గొనాలని సూచించారు.



# ఈ కూటమి చాలా కాలం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. పదేళ్లపాటు నన్ను నేను పరీక్షించుకుని పార్టీ పెట్టా. చిన్న సమస్యలు వచ్చాయని అనేకమంది పారిపోయారు. ఐడియాలజీ ఉన్నవారే ఇప్పటికీ నాతో నడుస్తున్నారు. ఏ భావన, ఆలోచన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా? నిస్వార్థంగా పనిచేస్తున్నాం.. మంచి ఫలితాలే వస్తున్నాయి. 2019-24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.

మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి. ప్రజలు బాగుండాలని కోరుకుంటాం.. ఎంతవరకైనా వెళ్తాం. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారు. సినిమా నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయి. కమ్యూనిస్టు, సోషలిస్టు అనే చైనా, రష్యా రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయి. ఇస్లామిక్ సిద్ధాంతాలు పాటించే అరబ్ దేశాల్లోని మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయి. మనుషులు, సిద్ధాంతాలకు కాలగమనంలో మార్పులు తథ్యం. నేను విప్లవ పంథాలోకి వెళ్లలేదు.. తుపాకులు పట్టుకోలేదు. ప్రజాస్వామ్య సమాజాల్లో హింసావాదంతో ఏమీ సాధించలేం. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ప్రతి క్రియాశీల సభ్యుడు.. పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం అయ్యేలా కమిటీ వేస్తాం. రాజకీయాలంటే.. వ్యాపారం, డబ్బు సంపాదించడం కాదు" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**సగటు మనిషి కోపం నుంచే జనసేన పుట్టింది**

'కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. 2019-24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని




సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.' అని పవన్ కళ్యాణ్ తన సేనని ఉద్దేశించి మాట్లాడారు.

'సేనతో సేనాని' పేరిట జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా నేడు విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు ప్రాంగణం(ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) లో జరుగుతున్న బహిరంగ సభలో పవన్ పార్టీ జనసైనికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. నాయకుడు అనేవాడు కిందనుంచే రావాలని పవన్ ఈ సందర్భంగా అన్నారు. నిస్వార్థంగా పనిచేస్తున్నాం, మంచి ఫలితాలే వస్తున్నాయని పవన్ తెలిపారు. 'నోవాటెల్ హోటల్ లో అక్రమ అరెస్టులు చేశారు. కేంద్రానికి ఒక్క ఫోన్ కూడా చేయలేదు. సహాయం అడిగితే.. నేను పార్టీ మూసుకొని వెళ్లాల్సిందే. నేను, వీర సైనికులు ఎదురొడ్డి నిలబడ్డాం. జనసేన బలోపేతానికి రానున్న రోజుల్లో మెంబర్‌షిప్ , లీడర్ షిప్‌తో ముందుకు వెళ్తాం. నాయకులు కింద నుంచి రావాలి. త్రిశూల్ ప్రోగ్రాం దసరా తర్వాత ప్రారంభిస్తాం.'అని పవన్ చెప్పారు.

**ఈ కూటమి చాలా కాలం ఉండాలి..**

2030 నాటికి అనేకమంది బలమైన నాయకులను తయారు చేస్తాని పవన్ కల్యాణ్ తెలిపారు. "క్షేత్ర స్థాయిలో ఉండే వీర మహిళలకు 33శాతం పదవులు ఇస్తాం. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం.. ఇవే మిమ్మల్ని ముందుకు తీసుకెళతాయి. పార్టీ క్రియాశీల సభ్యులకు ప్రమాదబీమా కల్పిస్తున్నాం. కార్యకర్తలకు భద్రత, సంక్షేమం, గౌరవం దిశగా ఆలోచన చేస్తున్నాం. సభ్యత్వం తీసుకున్నాక అనేక విభాగాల్లో ఎదిగేలా ప్రోత్సహిస్తాం. మీరు నిలబడడానికి సిద్ధంగా ఉంటే నడిపించడానికి సిద్ధంగా ఉన్నా. జనసైనికులు దశాబ్దకాలం నాకు ఇవ్వండి నాయకులుగా మారుస్తా. రాష్ట్రానికి 15 ఏళ్ల పాటు బలమైన రాజకీయ స్థిరత్వం కావాలి. ఈ కూటమి చాలా కాలం ఉండాలి. చిన్నపాటి సమస్యలు ఉంటే మాట్లాడుకుని సరిద్దుకుందాం. మనం బలహీనపడితే మళ్లీ అరాచకపాలన వస్తుంది" అని పవన్ అన్నారు.

# చెన్నై, హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్...

# అమరావతి నుంచి కొత్త లైన్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి.హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి.ఈ మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఅం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది.ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు



నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్- బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.

హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

**విశాఖపట్టణం :** ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది.విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది.పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను..
## రతనాల సీమ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

గేట్లు తెచ్చారు.. నీళ్లు కూడా బయట నుంచే తెచ్చి.. విడుదల చేసినట్టు మభ్య పెట్టారు. విమానం ఎక్కేలోగానే నాడు విడుదల చేసిన నీరు ఆవిరైపోయింది. అబద్దాల చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎన్డీఏ వల్లే సాధ్యం. ఇప్పుడు కుప్పానికి నీళ్లు రాగానే జీర్ణించుకోలేకపోతున్నారు. బయట నుంచి నీళ్లు తెచ్చి మభ్యపెట్టడం వైసీపీకి అలవాటు. చెరువులను నీళ్లతో నింపడం మాకు అలవాటు. కుప్పం నుంచి నన్ను 8 సార్లు గెలిపించారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారు.. మీ రుణం తీర్చుకుంటాను. కుప్పంలో నూటికి 80 శాతం ఓట్లు తెలుగుదేశానివే. ప్రశాంతంగా ఉండే కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించారు. కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలనున్నారు. కానీ పులివెందుల, ఒంటిమిట్టలో రప్పారప్పా రాజకీయం అంటే ఏమిటో అక్కడి ప్రజలు చూపించారు. కుప్పంలోని అన్ని చెరువులను నింపుతున్నాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరమసముద్రం చెరువు నిజమైన సముద్రంలా కన్పిస్తోంది. హంద్రీ%-%నీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు నీరందించగలం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నుంచి ఆయనే అక్కడ పోటీ చేస్తున్నారు. కుప్పానికి 2024 ఫిబ్రవరి 26న జగన్ నీళ్లు ఇచ్చారు. కానీ, చంద్రబాబు లైనింగ్ పేరిట సీఎం రమేష్ కంపెనీకి అప్పనంగా డబ్బులు ఇచ్చారు.. ప్రపంచంలోనే పోలవరం చాలా క్లిష్టమైన ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు తన హయాంలో గాలికి వదిలేశారు. రెండు కాఫర్‌డ్యామ్‌లను 2018లో ప్రారంభించారు. వాటి జీవిత కాలం మూడేళ్లు మాత్రమే. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి చంద్రబాబే కారకుడు. ఆయన చేసిన పనికి అంతర్జాతీయ నిపుణులే తలలు పట్టుకున్నారు. పోలవరం నాశనం చేసింది ముమ్మాటికీ చంద్రబాబే.

పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు

చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన రామా నాయుడా? డ్రామా నాయుడా?. సరైన, సక్రమ పద్ధతుల్లో పోలవరం నిర్మాణం జరగడం లేదు. డయాఫ్రం వాల్ 1.5 మీటర్ల వెడల్పు ఉండాలి. రాక్ తగిలే వరకు డయాఫ్రం వాల్ వేయాలి. కానీ, చంద్రబాబు నాయకత్వంలో 0.9 మీటర్లు మాత్రమే వేస్తున్నారు. కమీషన్ల కోసం చంద్రబాబు కక్కుర్తి పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టుపై అనుమానాలకు ప్రధాన కారకుడు చంద్రబాబు. ఆయన అంతర్జాతీయ నిపుణుల సలహాలు కూడా వినడం లేదు. పోలవరం ప్రాజెక్టుపై మేం చర్చకు సిద్ధం.. ఇది సవాల్ కాదు చర్చకు రావాలని చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నా" అని అంబటి అన్నారు.

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



**నర్సీపట్నం:** తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## సింహాచలం, అన్నవరంలో
## టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం

**విశాఖపట్నం:** వైకాపా ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పడకేసిందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దానికి పారిశ్రామిక హోదా కూడా ఇచ్చామన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలోని అప్పుఘర్‌లో అభివృద్ధి చేసిన హరిత హోటల్స్‌ని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. "విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం. కడపలో గండికోటని అభివృద్ధి చేస్తాం. సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. వైకాపా హయాంలో రుషికొండలో హరిత రిసార్టులు కూలగొట్టి రూ.400 కోట్లతో ప్యాలెస్‌లు కట్టారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని దుర్గేశ్ విమర్శించారు. విశాఖ సముద్రంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం ఓ అనాలోచిత నిర్ణయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు. వైకాపా హయాంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. విశాఖలో 'యాత్రి నివాస్' ద్వారా పర్యాటకులకు మేలు జరుగుతుందన్నారు. రూ.13.5 కోట్లతో హరిత హోటల్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## సంపాదకీయం

# ప్రథమ స్వాతంత్ర్య చారిత్రక నేపథ్యం

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, మే 11న సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించడం, ఈ క్రమంలో తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో జరిగిన యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". తిరుగు బాటుకు ముఖ్య కారణ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. ఆయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరైలో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. 1857 మే 10న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా మారి. తూర్పు భారతదేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి, 1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో పూర్తయింది. అలా ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.

# హరికథా పితామహుడు



తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళా కారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయోలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథా పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథక పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గాన గంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోబీ సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహింతంగా అచ్చ తెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగు లోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్యనారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంధాగ్రహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట. హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహోపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణమైనది. స్వవిరచిత కథతో, కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారమగు మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనోగ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవాడట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాసు దేశ పర్యటనలు చేసేవారు. చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపెల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్క రేమిటి అన్ని వర్గాల వారు వేలాది దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత - లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందిచేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణదాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# చెరగని గీతలు... బాపు బొమ్మలు



ముగ్ధ మనోహర రూపాల సౌందర్యాన్ని నయనానంద కరంగా చూపే కుంచె పేరే బాపు. బాపు గీసే బొమ్మలు మాట్లాడతాయి, సిగ్గు పడతాయి, నవ్విస్తాయి, వెక్కిరిస్తాయి, సకల చేష్టలూ ప్రదర్శిస్తాయి. బాపు రేఖాచిత్రాలు ఎలా గీసినా అవన్నీ కార్టూన్లు అయి సమ్మోహన పరుస్తాయి. అందమైన అమ్మాయికి మారుపేరు 'బాపు బొమ్మ'. బాపు రమణతో కలిసి సృష్టించిన బుడుగు, సీగాన పెసూనాంబ, రెండుజెళ్ళ సీత, అప్పుల అప్పారావు, గిరీశం, లావుపాటి పెళ్ళాం-బొచ్చుకుక్క లాంటి బుజ్జి మొగుడూ... వీరంతా గుర్తుకు వస్తే నవ్వు కాకుండా ఉండడం అసాధ్యం. బాపు వర్ధంతి ఆగస్టు 31న ఆ సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని. బాపు (డిసెంబరు 15, 1933 - ఆగష్టు 31, 2014) బాపు గీత, బాపు వ్రాతలను తెలుగువారి సంస్కృతిలో భాగం చేసుకున్న బహుముఖ ప్రజాశాలి బాపు. అయన చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు బహు అరుదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు డిసెంబరు 15, 1933 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్య చిత్రాలనూ, పుస్తకాల, పత్రికల ముఖ చిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ - అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండి తెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. బాపు దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందటముతో పాటు అచ్చ తెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపొాయ. బాపు-రమణలవి అవిభాజ్య శరీరాలు. ఒకరిది లేఖా చిత్రమైతే, మరొకరిది రేఖా చిత్రం. రెండూ కలిస్తే మనోహర చిత్రం... అదే చలనచిత్రం. అందుకే బాపు, రమణ లను వేరు చేసి చూడలేం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, రమణల మధ్య స్నేహం పరిమళించింది. అది చివరి వరకూ కొనసాగింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్నపిల్లల మ్యాగజైన్‌కు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. . రమణ రాత, బాపు గీతలో వెలువడ్డ 'కోతికొమ్మచ్చి' 'బుడుగు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాలముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచి పోలేరు. 1967లో సాక్షి (సినిమా) చిత్రదర్శకునిగా సినిమా రంగంలో అడుగు పెట్టిన బాపు మొదటి చిత్రంతోనే ప్రసంసలు అందుకొని, మొత్తం 41 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి. సీతాకల్యాణం సినిమా లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతి, 1986 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంకయ్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి స్వీకరించారు. చెన్నై (తమిళనాడు) శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి బహుమతి 1982లో, 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణ, 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ వారిచే శిరోమణి బహుమతి అమెరికాలో స్వీకరణ, 1993లో మిస్టర్ పెళ్ళాం సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ బహుమతి, 1995లో తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా (%టూచీూ%) వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్) సేవకు గాను ఘన సన్మానం, బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు, 2001 జూన్ 9 వ సంవత్సరంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ వారిచే జీవిత సాఫల్య బహుమతి, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట బహుమతి, అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ అఫ్ ఇండియా అవార్డు, బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యాల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు, 2013 కు ప్రకటించిన పద్మ పురస్కారాలలో కళల విభాగంలో తమిళనాడు రాష్ట్ర విభాగంలో పద్మశ్రీ బహుమతి లభించాయి. 2014 ఆగస్టు 31న చెన్నైలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాపు తిరిగి రాని లోకాలకు వెళ్లి పోయారు. కొంటెబొమ్మల బాపు/ కొన్ని తరముల సేపు/ గుండె ఊయలలూపు/ ఓ కూనలమ్మా! ఇలా ఆరుద్ర బాపుకు ఎప్పుడో చేసిన పద్యాభిషేకం బాపు అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

# విశాఖపట్నంలో శాప్ ఛైర్మన్ అనిమిని. రవినాయుడు అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు


**ముఖ్య అతిధిగా పాల్గొన్నా**
**రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా. లోకేష్,**

**విశాఖపట్నం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 30** విశాఖ ఏయూ కన్వెన్షన్ హాలులో శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా. లోకేష్, ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. తొలుత అంతర్జాతీయ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్, తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి ని స్మరించుకుంటూ మంత్రి లోకేష్ నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ తో కలిసి క్రీడాశాఖామంత్రి వర్యులు మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హెూం మినిస్టర్ అనిత , ఇంచార్జ్ మినిస్టర్ డోలాబాల. వీరాంజనేయులు, ఎంపీ శ్రీ భరత్ , పల్లా శ్రీనివాస్,,ఎమ్మెల్యే గన్నబాబు, గండి. బాబ్జి, ప్రణవ్ గోపాల్, పుల్లెల. గోపీచంద్, కోనేరు హంపి , జ్యోతి యర్రాజి, ఎమ్మెస్ కే. ప్రసాద్, జ్యోతిక శ్రీ, మైనేమ్ సాకేత్, శివారెడ్డి, అజయ్ జైన్, గిరీష జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నారా. లోకేష్, చేతుల మీదుగా 7 కోట్ల రూపాయలు క్రీడాకారులకు ఇన్సెంటివ్ విడుదల చేయడం జరిగింది 2000 పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అమరావతి ఛాంపియన్షిప్లో గెలుపునిన క్రీడాకారులకు 33 లక్షల నగదు బహుమతి ఇవ్వడం జరిగింది.. అమరావతి ఛాంపియన్షిప్ లో 24,121 మంది క్రీడాకారులు భాగస్వామ్యం అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు కొవ్వాసు. జగదీశ్వరి.రజనీ, రమణరావు, రవీంద్ర, బుచ్చిరాజు, సంతోష్, రమేష్ , డి ఎస్ డి వో లు, కోచస్, అసోసియేషన్ వారు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.






## ఘనంగా అన్నదాన సత్రం వీధి శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జనం కమిటీ వినాయక చవితి వేడుకలు



**తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తొలిపూజలందుకునే విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలు తొలగించి, అందరిపై కరుణ కృపాకటాక్షాలు ఉండాలని రేణిగుంట అన్నదాన సత్రం వీధిలోని యూత్ వినాయక చవితి రోజున స్వామివారి విగ్రహానికి ఘనంగా పూజలు చేశారు. ఉదయం స్వామివారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, వైభవంగా మహాగణపతి హెూమం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్నదానసత్రం వీధి యూత్ రవి, సాయి చందు, జితేంద్ర, వంశీ, శ్యాము, ఓంకార్, సాయిరాహుల్ నవీన్, నాగరాజు, ఉమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే రేపు మధ్యాహ్నం అన్నదానం, స్వామివారి లడ్డూ ప్రసాదం వేలంపాట, స్వామి వారి నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని తెలిపారు

## త్రివేణి సంగమం ఫౌండేషన్ రమణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుమీద అవార్డు అందుకున్న...

**పోలవరం జడ్పిటిసి కలుం హేమ కుమారి**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 30** హైదరాబాదులో ఏర్పాటు చేసిన త్రివేణి సంగమం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజా రమణ ఆధ్వర్యంలో దివంగత నేత తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్, రాజశేఖర్ రెడ్డి పేరుమీద అవార్డు ప్రధానోత్సవం పోలవరం జడ్పిటిసి కలుం హేమ కుమారికి ఇవ్వడం జరిగింది. అనంతరం హేమ కుమారి మాట్లాడుతూ... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి, పేరున నాకు అవార్డు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను నిజంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక పథకాలు ఇచ్చిన దేవుడు రాజశేఖర్ రెడ్డి విద్యార్థులకు ఫీజులు, రియంబర్స్మెంట్ రైతులకు ఉచిత విద్యుత్, పెన్షన్లు, 108, ఆరోగ్యశ్రీ ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖర్ రెడ్డి ఇరు రాష్ట్రాలకు పేద ప్రజలకు దేవుడు వైయ స్. రాజశేఖర్ రెడ్డి అటువంటి వ్యక్తి పేరు మీద నాకు అవార్డు రావడం నా అదృష్టంగా భావిస్తూ మరొకసారి త్రివేణి సంగమం ఫౌండేషన్ చైర్మన్ రమణకి, ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంక్షోభం నుంచి పొగాకు రైతులకు భరోసా సెప్టెంబర్ లోగా కొనుగోలు పూర్తి

**బాపట్ల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, రైతులను ఆదుకునే దిశగా అధికారులు కృషి చేయాలని ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, ఎస్‌డబ్ల్యూసి ఎండి ఎం.విజయ సునీత ఆదేశించారు.శనివారం పర్చూరు మండల మార్కెట్ యార్డులో గోదాములను పరిశీలించిన ఆమె, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసెసింగ్ కేంద్రాలు సరిపోకపోతే పొరుగు జిల్లాలు, ప్రైవేట్ గోదాములను వినియోగించేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రైతుల బ్యాంకు ఖాతాలకు ఎక్నాలెడ్జిమెంట్ పూర్తయిన వెంటనే నగదు జమ అవుతుందని భరోసా ఇచ్చారు.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ, ఇప్పటివరకు 6,396 మంది రైతుల నుంచి 9,900 టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేశామని తెలిపారు. ప్రతిరోజు 300 మంది రైతుల నుంచి 600 టన్నుల కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఏడాది పొగాకు సాగు నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని, అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు నిల్వ కోసం జిల్లాలో 18 ప్రభుత్వ గోదాములు, 11 ప్రైవేట్ గోదాములు గుర్తించామన్నారు. ఒక నెలలో వెయ్యి మెట్రిక్ టన్నులు ప్రాసెసింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఆర్జెడి కె.శ్రీనివాసరావు, ఆర్డీడీ ఎం.దివాకర్, జిల్లా అధికారి కె.రమేష్ బాబు, మార్క్‌ఫెడ్ జీఎం కరుణశ్రీ, ఆర్డీఓ పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ నిరుద్యోగుల ఆశలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అభినందనలు ఉపాధ్యాయ విద్యార్థి తల్లి దండ్రుల చైతన్య వేదిక కన్వీనర్ డా. సందే మాధవరావు**



**గుంతకల్లు ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**ఇటీవల కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటి సంతకం మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల లో 16,347 పోస్టులు భర్తీ చేసి చెప్పిన మాట ప్రకారం ఎటు వంటి న్యాయ వివాదాలు లేకుండా పూర్తి చేయడం అభినందనీయం అని,ఈ సందర్భంగా డాక్టర్ సందే మాధవరావు కూటమి ప్రభుత్వానికి లేఖలో తెలియజే శారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్ప టికీ విద్యారంగా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అతి తక్కువ సమయంలో ఎంతోమంది వయోపరిమితి దాటిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయంలో వారికి జనరల్ అభ్యర్థులకు 44 సం" రిజర్వేష న్ అభ్యర్థులకు 49 సం" దివ్యాంగులకు 54 సం" వయోపరిమితి సడలింపు ఇవ్వడం కూడా జరిగినది దీని పట్ల ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.వారి కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది.విద్యాశాఖకు సంబంధించిన సమగ్ర శిక్షలో 720 పోస్టులు గిరిజన ప్రాంతంలో ఎస్టీ ఉపాధ్యా యుల నియామకం, గెస్ట్ లెక్చరర్స్ ఫ్యాకల్టీ నియా మకాలు పునరుద్ధరించడం ఇవన్నీ కూడా విద్యారంగ అభివృద్ధికి తోడ్పడగలవని ఉపాధ్యాయ,విద్యార్థి తల్లి దండ్రుల చైతన్య వేదిక కన్వీన ర్ డాక్టర్ సందే మాధవరావు అభిప్రాయపడ్డారు.

# మండల అభివృద్ధి అధికారిగా విశిష్టమైన సేవలు

- ప్రజా సమస్యల పరిష్కారానికి మన్మధరావు చేసిన కృషి విశేషం
- మండల అభివృద్ధి కొరకు ప్రత్యేక చొరవ
- తన నైపుణ్యతతో పనిచేసిన ప్రతీ చోటా ప్రజలతో ప్రశంసలు
- ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఆయన ఉద్యోగ ప్రయాణం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకం







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** సున్నితత్వం మీ తత్వం...పరిమళించిన మానవత్వం ...ఎందరికో మార్గదర్శిగా నిలుస్తూ మంచితనం మూర్తీభవించిన వ్యక్తిగా ఆయన జీవన గమనం అందరికీ ఆదర్శం. నాలుగు దశాబ్దాలకు పైగా విధి నిర్వాహణలో విశిష్టమైన సేవలను అందించి అందరి మన్నలను పొందిన మీసాల మన్మధరావు నేడు ఆదివారం నాడు ఉద్యోగ విరమణ పొందుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగంతో ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకపాత్ర పోషించే ప్రభుత్వ ఉద్యోగిగా తన ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించిన నాటి నుండి ఉద్యోగ విరమణ పొందే వరకు తన సేవలను అందించిన ఆయన ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.అందరితో స్నేహభావం ,పనిలో నైపుణ్యత ఆయన అభివృద్ధికి తార్కాణం. టెక్కలి పంచాయతీ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా 1985 వ సంవత్సరంలో ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించి నేటి వరకు 41 సంవత్సరాల తన సుదీర్ఘ ప్రయాణంలో అంచెలంచెలుగా ఎదిగి ,ఎందరికో విశిష్టమైన సేవలను అందించి మన్మథరావు ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రభుత్వ విధానాల అమలు ,పథకాల రూపకల్పన ,ప్రజల సంక్షేమానికి కృషి చేయడం ,వివిధ విభాగాల్లో సేవలందించి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించి ,ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధిదారునికి అందేలా ఆయన ఎనలేని సేవలందించారు .ప్రభుత్వ ఉద్యోగిని ఆశయాలకు అనుగుణంగా ,ఎక్కడి నుండి వచ్చామా అని కాకుండా ప్రజలకు ఏ విధంగా సేవలందించామో అదే ముఖ్యమని నమ్మిన అతని సిద్ధాంతం అందరికీ ఆదర్శదాయకం. అక్టోబర్ 3,2024 లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పొందూరులో పదోన్నతి పొందారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మండల పరిషత్ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. మండలంలో వివిధ ప్రభుత్వ సిబ్బందికి నాయకత్వం వహించి వారి కార్యకలాపాలను సమన్వయం చేస్తూ ప్రతీ శాఖతో మండల అభివృద్ధికి పాటుపడ్డారు. మండల స్థాయిలో ప్రభుత్వ కార్యకలాపాలను సజావుగా సాగేలా చర్యలు చేపట్టి ,స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. పొందూరు మండల అధికారికి విశేషంగా కృషి చేసిన పొందూరు లోనే ఆయన ఉద్యోగ ప్రయాణంలో చివరి మజిలీ పొందటంతో నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా మిగతా శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరుకుంటూ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ,సచివాలయం సిబ్బంది కుటుంబ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు ,అధికార యంత్రాంగం పదవీ విరమణకు శుభాకాంక్షలు తెలిపారు.



## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం:

**బాపట్ల ఎస్పీ తుషార్ దూడి**




**బాపట్ల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులతో, సర్వీసులో ఉండి మృతి చెందిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తామని, ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, కారుణ్య నియామకాలు, రాయితీలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఉద్యోగ విరమణ చేసిన వారు, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలు పోలీస్ కుటుంబంలో భాగమని, వారికి ఎప్పటికప్పుడు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ వి.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ షేక్ మౌలుద్దీన్, డిపిఓ సిబ్బంది, ఉద్యోగ విరమణ చేసిన పోలీసులు, మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో శ్రామిక వర్గానికి,రైతందానికి తీవ్ర నష్టం:

**ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి.రమణ**
**ఐ ఎఫ్ టి యు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు**



**గుంతకల్లు ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):** శనివారం అనంతపురం నగరంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను పెన్ననర్ల భవన్లో 30 ,31 రెండు రోజులు నిర్వహించడం జరుగుతున్న ది. ప్రధానంగా శనివారం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు,నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక హక్కులపై వాటి ప్రభావం కర్తవ్యాలు వీటి మీద ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి రమణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ మాట్లాడటం జరిగినది . కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 11 సంవత్స రాల పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు వర్గాలకు,బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధానాలను తీసుకురావడం జరిగినది .దేశంలో ఉన్న మెజార్టీ శ్రామిక వర్గానికి, రైతాంగానికి తీవ్రంగా నష్టం చేయడం జరిగినది.మతోన్మా ద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరే కిస్తున్న గొంతులను ప్రజాస్వా మిక వాదులను తీవ్రంగా అణి చివేస్తూ ఊపా నల్ల చట్టం ద్వారా ప్రజల హక్కులను అణిచివేయడం జరుగుతు న్నది.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడంతో కార్మిక హక్కులు సౌకర్యాలు నిర్వీర్యం అపోయినాయి.పంటలకు గిట్టుబాటు ధర కల్పించమని కోరుతూ ఉంటే వీటికి వ్యతి రేకంగా వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకువస్తూ ఆదాని,అంబానీ కంపెనీలకు మేలు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.దీనితో రైతు లకు గిట్టుబాటు ధర లేక ఆత్మ హత్య చేసుకోవడం జరుగు తున్నది.అమెరికన్ సామ్రాజ్య వాదానికి అనుకూలంగా వ్యవ హరిస్తూ భారత సర్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం జరుగుతున్నది.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశ ఎగుమతుల మీద 50 శాతం పన్నులు వేస్తున్న దాన్ని వ్యతిరేకించి మాట్లాడలే ని పరిస్థితిలో మోడీ ప్రభుత్వం ఉన్నది.అమెరికా అధ్యక్షుడి కనుసన్నుల్లో మోడీ ప్రభుత్వం కొనసాగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా అనేక దేశాల అంతర్గత విషయాల్లో కలగజేసుకుంటూ యుద్ధాలను ప్రేరేపి స్తూ ఆయుధ వ్యాపారాన్ని కొనసాగిస్తూ పాలస్తీనా, ఉక్రె యిన్ ఇరాన్ దేశాలలో రక్తపు టేరులు పారిస్తూ లక్షల మంది పౌరుల చావులకు అమెరికా దేశం కారణమవుతూ ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అమెరికా యుద్ధం ప్రమాదాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ మాట్లాడడం జరుగుతున్నది.మోడీ మతోన్మాద ఫాసిస్ట్ చర్యలను, అమెరికా యుద్ధం మాదం చర్యలను వ్యతిరేకిస్తూ బల మైన ప్రజా ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను నిర్మించ డానికి ఐ ఎఫ్ టి యు రాజకీ య శిక్షణ తరగతులు కార్యక ర్తలకు ఎంతగానో ఉపయోగప డతాయని తెలుపుతూ మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమనికి సభాధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం,వ్యవహరించి నారు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్,ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్,ఉపాధ్యక్షులు నాగరా జు మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు లింగమయ్య, రామిరెడ్డి,నరసప్ప,రఘునాథ రెడ్డి,తిరుపాలు,సురేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు

- పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- వినాయక నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించిన వారిని సత్కరించిన ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు.మండల కేంద్రంలో మేధర వీధి , గొల్ల వీధి ,కోమటి వీధులలో మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించిన వినాయక మండపాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పర్యావరణ హితంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించినందుకు గాను ఆయా కమిటీ సభ్యులు తవిటి రాజు ,కొండల కూర్మారావు ,చైతన్య లను ఆమె ప్రశంసిస్తూ మోమెంటోలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ మీసాల మన్మథ రావు,పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని మోమెంటోలను అందజేశారు. వీటితో పాటు ఆడపిల్ల సేవా సొసైటీ తరపున వినాయకుని నవరాత్రుల్లో భాగంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి పలు సరుకులను అందజేసి తన సేవా తత్వాన్ని లావణ్య చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పండుగలో అతి ముఖ్యమైన వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించే సాంప్రదాయాలను పక్కన పెట్టి ఇతర కెమికల్స్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించి , మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మట్టి విగ్రహాలను పూజించే సంస్కృతి , సాంప్రదాయాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ సంస్కృతి లో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. పర్యావరణకు అనుకూలమైన మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా భక్తిని చాటుకోవడమే కాకుండా కాలుష్యాన్ని కూడా నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల సేవా





సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటారు సంరక్షణ మరిచారు





**తాళ్లపూడి,ఆగస్టు30, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్ల పూడి మండల కార్యాలయం సమీపంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథ కం ద్వారా ప్రభుత్వం ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి పలు రకాల మొక్కలు గ్రామాలకు పంపిణీ చేశారు ఇందులో భాగంగా మండల అధికారులు కార్యాల యాల వద్ద గల రోడ్లకు ఇరు వైపులా ఎంతో ఉత్సాహంగా ఆర్భాటంగా మండల కార్యాలయ అధికారులు మొక్కలు నాటారు. మొక్కలైతే నాటారు గాని అప్పటినుండి వాటి ఆల నా పాలనా పట్టించుకో లేదు సరి కదా కనీసం అవి బ్రతికా యా చచ్చాయో కూడా పట్టించుకోక పోవడం విశేషం. ప్రభు త్వం మొక్కలు నాటమంది నాటామా లేదా అనిపించు కున్నారే తప్ప వాటిని సంర క్షించే బాధ్యత మాత్రం అధికా రులే మరిచారు. ఎన్నో లక్షల ఖర్చుపెట్టి ప్రభుత్వం మొక్కలు అందిస్తే అధికారులే పట్టించు కోకపోతే ఇక సామాన్య ప్రజలు ఎలా పట్టించుకుంటారు అనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు

- పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- వినాయక నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించిన వారిని సత్కరించిన ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు.మండల కేంద్రంలో మేధర వీధి , గొల్ల వీధి ,కోమటి వీధులలో మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించిన వినాయక మండపాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పర్యావరణ హితంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించినందుకు గాను ఆయా కమిటీ సభ్యులు తవిటి రాజు ,కొండల కూర్మారావు ,చైతన్య లను ఆమె ప్రశంసిస్తూ మోమెంటోలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ మీసాల మన్మథ రావు,పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని మోమెంటోలను అందజేశారు. వీటితో పాటు ఆడపిల్ల సేవా సొసైటీ తరపున వినాయకుని నవరాత్రుల్లో భాగంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి పలు సరుకులను అందజేసి తన సేవా తత్వాన్ని లావణ్య చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ




పండుగలో అతి ముఖ్యమైన వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించే సాంప్రదాయాలను పక్కన పెట్టి ఇతర కెమికల్స్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించి , మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.మట్టి విగ్రహాలను పూజించే సంస్కృతి , సాంప్రదాయాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ సంస్కృతి లో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. పర్యావరణకు అనుకూలమైన మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా భక్తిని చాటుకోవడమే



కాకుండా కాలుష్యాన్ని కూడా నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల సేవా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వరుసగా నాలుగో సారి వినాయకుని లడ్డూను దక్కించుకున్న గుమ్మనూరు ఫ్యామిలీ



**గుంతకల్లు ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్థానిక భాగ్యనగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో, మునుపన్నడు లేని విధంగా, వరుసగా నాలుగో సారి, 28 వేల రూపాయలకు, వినాయకుని లడ్డును అత్యధిక ధరకు దక్కించుకున్న జాతీయ మానవ హక్కుల సమితి, రాయలసీమ జోనల్ అధ్యక్షులు,గుమ్మనూరు నాగార్జున,కుటుంబం సభ్యులు, ఈ సందర్భంగా గుమ్మనూరు నాగార్జున మాట్లాడుతూ ఈ సంవత్స రంతో వరుసగా నాలుగో, సంవత్సరం ఆ గణనాథుని, లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవ డం జరిగిందని, గుమ్మనూరు నాగార్జున,భార్య గుమ్మనూరు జయకుమారి,గుమ్మనూరు తరుణ్ కృష్ణ, తెలియజేశారు. సదా ఆ గణనాథుని సేవలో ఉంటామని, గణనాథుని యొక్క దివ్య చల్లని దీవెనలు మాపై ఎల్లవేళలా ఉండాలని, మరియు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, సరైన సమయంలో వర్షాలు పడి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలముని,చిన్న,అంజి,సాయి, చింటూ,జిత్తు,రంగస్వామి, శ్రీకాంత్,విజయ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**గుంతకల్లు ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** స్థానిక పిఎన్టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల గుంతకల్లు -2 నందు తెలుగు భాషా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జి.యం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గంగరాజు తెలుగు పండితులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వ్యవహారిక భాషా పితామహుడైన శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి రోజు అయిన ఆగస్టు 29 న ప్రపంచ తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటు న్నామని, గ్రాంధికంలో ఉన్న తెలుగును వ్యవహారిక భాషలో ఉండాలని ఉద్యమం చేసి పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు బోధన భాషగా తెలుగు అమలుకు కృషి చేశారని చెప్పారు. కోఆర్డినేటర్ నాగభూషణం మాట్లాడుతూ మనదేశంలో తెలుగు మాట్లాడేవారు దేశమంతా ఉన్నారని గుర్తు చేశారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అని కీర్తించిన శ్రీకృష్ణదేవరా యల ఔన్నత్యాన్ని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ "ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్ "గా విదేశీయులు సైతం మన భాషను కొనియాడారని చెప్పారు. తేనెకన్న మధుర మైన తెలుగు భాష ను విద్యార్థులు చక్కగా అభ్యసిం చాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మస్తాన్ రావు, ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ మరియు హై స్కూల్ తెలుగు ఉపాధ్యా యులు, ప్రైమరీ ఇంచార్జ్ హైమావతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కండ్రికగూడెం గ్రామంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన... ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 30** బుట్టాయగూడెం మండలం కండ్రికగూడెం గ్రామంలో గణనాథుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని అన్నదానం కార్యక్రమం లో పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆయన వెంట నియోజకవర్గం పరిశీలకులు ఆనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, కృష్ణ, దెయ్యాల కృష్ణమోహన్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తవలస. అనంతగిరి పురవీధులలో ఘనంగా గణనాథుడు ఊరేగింపు కార్యక్రమం.



**అనంతగిరి మండలం. ఆగస్టు 30. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** వినాయక పర్వదినను పురస్కరించుకుని మండలంలో ఎగువ శోభ పంచాయతీ. కొత్తవలస గ్రామంలో స్థానిక ప్రజలు యువకులు కలిసి కొత్తవలస ప్రధానకూడలి వద్ద భారీ వినాయకవిగ్రహం ఏర్పాటు చేసి మూడు రోజులుగా వినాయకునికి పూజలు. పునస్కారాలు ధూప.నేపద్యాలతో పూజించి వైభవంగా శనివారం నాడు వినాయక విగ్రహాన్ని పల్లకిలో పెట్టి భాజా భజంత్రాలతో ఊరేగింపు చేపట్టారు ఈ కార్యక్రమం కొత్తవలస గ్రామం నుండి మొదలుకొని బొడ్డ చెట్టు కాలనీ మీదగా అనంతగిరి గ్రామం వరకు కొనసాగింది యువతీ.యువకులు ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని వివిధ రకాల నృత్యాలతో చిందులు వేసి గిరిజన సంప్రదాయ నృత్యమైన దింసాను మహిళలు ఎంతో ఉత్సాహసం తోఆడి.పాడి చూపరులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమం స్థానిక కిరాని వ్యాపారి రంగోలి రాము.గ్రామ పెద్దలు గమ్మెర రమేష్. రామారావు. కిముదుశీను. సాయి. చిన్న తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.


## ప్లాస్టిక్ ముప్పు నుంచి పర్యావరణాన్ని కాపాడుదాం
## మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పిలుపు

ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్ట సంచులు, జనపనార సంచులు, ఇతర పర్యావరణహిత వస్తువులను వాడండి.

ఇంటి వేడుకలు, కార్యక్రమాల్లో ప్లాస్టిక్ విస్తరాలు, గ్లాసులు, టేబుల్ కవర్ల వాడకాన్ని నిషేధించండి.

కుటుంబ సభ్యులతో కలసి ప్లాస్టిక్ వల్ల కలిగే హానికరాలను చర్చించండి.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా స్వచ్ఛ భాపట్ల నిర్మాణంలో భాగమవుదాం.



**బాపట్ల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల సూర్యలంక తీరంలో ఆవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ప్రాణాపాయ స్థితిలోకి చేరడం బాధాకరమని మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి అన్నారు. ప్రజలు వినియోగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ మూగజీవాలే కాదు, మానవాళికి కూడా తీవ్ర ముప్పుగా మారుతోందని హెచ్చరించారు,ఆవుల యజమానులు వాటిని వీధుల్లోకి వదలడం వల్ల అవి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తిని అనారోగ్యానికి గురవుతున్నాయని, రంగురంగుల ప్లాస్టిక్‌లో వాడే రసాయనాలు మూలంగా మూగజాతులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయని పేర్కొన్నారు. అలాగే, ఈ ప్లాస్టిక్ కవర్లు తగలబడ్డపుడు విడుదలయ్యే విషవాయువులు (డయాక్సిన్, ఫ్యూరాన్) మానవ ఆరోగ్యానికి ప్రమాదకరమని, క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీస్తున్నాయని వివరించారు. ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం అమలులో విజయం సాధించామని, ఇకపై పట్టణ పరిధిలోని వ్యాపారులు ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినచో కఠిన చర్యలు తప్పవు అని ఆయన తెలిపారు.ఈ సందర్భంలో కొన్ని మాటలను కమిషనర్ గుర్తు చేస్తూ,నేను ఒక్కరినే ఈ ప్రపంచాన్ని మార్చలేను కానీ, ఒక రాయి విసిరితే సరస్సులో వచ్చే తరంగాల మాదిరిగా నా ప్రయత్నం ద్వారా అందరిలో చైతన్యతరంగాలు తీసుకురాగలను అనే మదర్ తెరిసా మాటలు గుర్తు చేశారు

## ప్రజాసేవే పరమావధిగా పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

- నిరుపేద కుటుంబానికి తాను ఉన్నా అంటూ భరోసా
- పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుని మరణంతో కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన భానోజీ
- దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి నివాసయోగ్యంగా డాబా ఇంటి నిర్మాణం
- ఆపద్బాంధవుడు వలె ప్రతీ ఒక్కరి కష్టంలో ముందజ
- హర్షం వ్యక్తం చేస్తూ భానోజీ సేవలను కొనియాడుతున్న పలువురు



**రణస్థలం,ప్రజా జ్యోతి న్యూస్ :** పంచాయతీ అభివృద్ధిలోనే కాకుండా ప్రజాసేవే పరమావధిగా శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు తన సేవలను అందిస్తున్నారు. రణస్థలం మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన నేతల ఆదినారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆ నిరుపేద కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి దిక్కు తోచని స్థితిలో జీవనం సాగిస్తున్నారు. దీంతో పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన ఆదినారాయణ కుటుంబానికి గ్రామ సర్పంచ్ గా భానోజీ నాయుడు పెద్ద దిక్కుగా నిలిచారు. అన్ని తానై నిలబడి కుటుంబ సభ్యులకు నివాసయోగ్యంగా డాబా ఇంటిని నిర్మించారు. ఆపద్భాందేవుడు వలె కష్టంలో ఉన్న వారి కన్నీలు తుడుస్తూ నేను ఉన్నా అనే ధైర్యాన్ని ప్రజలకు కల్పిస్తున్న భానోజీ నాయుడు సేవలను కొనియాడుతూ వార్డు నంబర్ అప్పారావు సీతారాం , ప్రేమ్ యువత యూత్ ,పెద్దలు పలువురు రాజకీయ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆముదాలవలసలో మహా అన్నదాన కార్యక్రమం







- హాజరైన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, యువనేత చిరంజీవి నాగ్

**ఆముదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్:** మున్సిపాలిటీ 18 వార్డ్ కొత్తవీధిలో శనివారం వైభవంగా మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, ఆయన తనయుడు వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ హాజరై, మహా అన్నదానాన్ని ప్రారంబించారు .ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు మతాలకు,కులాలకు అతీతంగా సమాజాన్ని ఒక తాటిపైకి తెచ్చే పర్వదినం అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అన్నదానం అనేది యజ్ఞసమానమైనదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టడం కన్నా గొప్ప పుణ్యం మరొకటి లేదని అన్నారు. అలాగే, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ప్రతి కుటుంబ అభివృద్ధి విఘ్నరహితంగా కొనసాగాలని,అందుకు వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు విఘ్నేశ్వరుని కరుణ కటాక్షాలు ప్రతి కుటుంబంపై కురవాలని, అందరూ కలసి ఆనందమయ జీవితాన్ని గడపాలని తమ్మినేని ఆకాంక్షించారు.ఈ మహా అన్నదాన మహోత్సవంలో పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బూత్ వింగ్ సెక్రటరీ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు మామిడి రమేష్ బుర్లి సీతారాం బాడాన రమణ బుర్లి హరిలాల్ కన్న విభూది మహేష్ విభూతి ప్రసాద్ చెల్లుబోయిన సాయి కిరణ్ తదితరులు పాల్గున్నారు

## ముమ్మరంగా జంగిల్ క్లియరెన్స్

- జేసీబీ తో రోడ్డుకు ఇరువైపులా ఉన్నా మొక్కలు తొలగింపు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న ఆర్.ఎం.బి రోడ్డులో పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు శనివారం నాడు జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎల్.పి. ఓ గోపి బాల ,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తుప్పలు తుప్పలుగా ప్పలుగా ఏర్పడటంతో మూడు జేసీబీ లతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలని తొలగించారు. వీటితో పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు.

## ఘనంగా పదవి వీరమణ సన్మాన సభ

పోలీసులను సన్మానించిన ..... కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 30 కర్నూలు జిల్లాలో** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం పదవి వీరమణ పొందిన కర్నూలు పిసిఆర్ ఎస్సై - పి. నిర్మల దేవి. ఏఆర్ ఎస్సై పి. బి . పురుషోత్తం లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. మీ కుటుంబాలతో మీ పిల్లలతో ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో గలపాలని మా ఆంక్ష పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ కేశవ రెడ్డి, ఆర్ ఐ నారాయణ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## కర్నూల్ కొండారెడ్డి బురుజు పై వైయస్సార్ పార్టీ జెండాను మరోసారి ఎగరవేస్తాం



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 30** కర్నూల్ నగరంలోని ఎస్వి కాంప్లెక్స్ నందు కాన్ఫిరెన్స్ హాల్ నందు మీడియా సమావేశం ఏర్పడడం జరిగింది మాజీ ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మన్ రెడ్డి గారి ఆదేశాలతో మీడియా సమావేశం ఏర్పాటు జరిగింది. ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులు షరీఫ్.కిషన్. అంజి. లాజర్. రాఘవేంద్ర లు మాట్లాడుతూ యాంకర్.... కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ప్రకటించడంపై కర్నూల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేశారు. కర్నూలు కొండారెడ్డి బురుజు పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మరోసారి ఎగరేసేందుకు తాము కృషి చేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కర్నూలు లో అన్ని వర్గాలను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి తోపాటు ప్రజల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న కార్పొరేషన్ ఎన్నికల తోపాటు ఏడు నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి పాటు పోరాడుతామని తెలిపారు

## వెనకబడిన విద్యార్థులపట్ల శ్రద్ధ చూపాలి.



**పోడూరు, ఆగస్టు 30,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయిలు శ్రద్ధ చూపాలని యం.ఇ.ఓ-2 జి.వి.సూర్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరు హైస్కూల్ లో జరుగుతున్న క్లస్టర్ మీటింగ్ ను యంఇఓ జి.వి.సూర్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ క్లస్టర్ సమావేశాలను వినియోగించుకుంటూ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్ కె.బి.విజయలక్ష్మి,గెజిటెడ్ హెడ్మాస్టర్ పి.రామ్మోహన్ రావు, రిసోర్స్ పర్సన్స్ కొల్లాబత్తుల సూర్య కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, సి.ఆర్.పి మైలే శాంతకుమారి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా డిస్సీలో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన

ఈగల్. ఐ. జి. ఆ. కె. రవికృష్ణ
రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ




**ప్రజా జ్యోతి దేవనకొండ** శనివారం దేవనకొండ మండలం కప్పట్రాళ్ళ గ్రామం నందు ప్రభుత్వం నిర్వహించిన మెగా డిస్సీలో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఈగల్. ఐ. జి. ఆ. కె. రవికృష్ణ %ఱ.్రా. ా% రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు హాజరై నూతన ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించి ఉపాధ్యాయులకు వారి తల్లిదండ్రులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి దేవనకొండ సిఐ వంశీనాథ్ , ఏవో అక్బర్ బాషా, కప్పట్రాళ్ల సర్పంచ్ చిన్నమనాయుడు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఐదేళ్లలో రైతుకు ఒక ట్రాక్టర్..ఒక టార్పాలిన్ ఇవ్వలేదు.

వైసీపీ పై మండిపడ్డ ఎమ్మెల్యే పితాని.

**పోడూరు, ఆగస్టు 30,ప్రజాజ్యోతి న్యూస్, (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రైతుకు ఒక ట్రాక్టర్ గాని ఒక టార్పాలిని గాని పంపిణీ చేయలేదని ఆచంట ఎమ్మెల్యే సత్యనారాయణ ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం వల్లూరు సొసైటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. అధ్యక్షునిగా జనసేన పార్టీకి చెందిన తోట ఆదినారాయణ (తాతాజీ) సభ్యులుగా గుబ్బల పాపారావు, జల్లి నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేశామని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకు భరోసా ఇచ్చామని అన్నారు. నీటి సంఘాల ఎన్నికలు జరిపించి కాలువలు ఆధునికరణ చేశామని, తల్లికి వందనం కింద ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంతమందికి పథకం వర్తింపజేశామని, పింఛన్లు పెంచామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం వాగ్దానాలు చేసి అటు ప్రజలను, రైతులను నిలువునా ముంచిదని అన్నారు. వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పథకాలపై చేస్తున్న అసత్య ప్రసాదాలకు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు కొనసాగిస్తామని. నూరు శాతం అంగవైకల్యం కలిగిన వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే 15 వేలు రూపాయల ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సొసైటీలో నిధులు గోల్మాల్ జరిగాయని దీనిపై అధికార యంత్రాంగం గుర్తిస్తాయిలో దర్యాప్తు చేయాలని ఆయన సొసైటీ




అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ రామ్మోహన్ రావు, జడ్పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం మాజీ అధ్యక్షుడు కేత మీరయ్య , అసిస్టెంట్ రిజిస్టర్ ఎంఎం రెహమాన్ సొసైటీ కార్యదర్శి ఏడిద కృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళం శ్రీనివాస్ జనసేన జిల్లా నాయకుడు చిట్టూరి శ్రీనివాసు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కడిమి ఉమామహేశ్వరరావు, బిజెపి నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాలు పురస్కరించుకొని జనసేన నాయకులు పారిశుద్ధ్య కార్మికులకు అందించిన బియ్యం బస్తాలను ఎమ్మెల్యే పితాని పంపిణీ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు, ఉద్యోగస్తులు సంతోషంగా లేరు.

**ఎక్కడ చూసినా ఆందోళనలు,నిరసనలు.**
**వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ధ్వజం.**

**పోడూరు, ఆగస్టు30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గతంలో ఏ ప్రభుత్వం అదికారంలో ఉన్న ఎన్నడూ లేనంతగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన 15 నెలలోనే ఎన్నో దుర్మార్గమైన నిర్ణయాలు వలన అటూ ప్రజలు ఇటూ ఉద్యోగస్తులు రోడ్డు పైకి వచ్చి ఆందోళనలు చేయడాలు నిరసనలు చేయడాలు ఎక్కువైనాయని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు చోట్ల జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే ప్రజలు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారో తెలుస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను కూటమి ప్రభుత్వం నిలుపు దల చేయడంతో భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద డయాలసిస్ పేషెంట్లు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వైఖరిని విమర్శించారు.సమ్మె కాలపు ఒప్పందాలు తమ వేతనాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ వేసి సమస్యలు చర్చించి పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డు పైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడం చూస్తున్నామన్నారు. అర్హత ఉండి తమకిచ్చే పింఛన్లు లేని పోనీ కారణాలు చెప్పి పింఛన్లు ఆపేయడం తో దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు మన రాష్ట్రంలో పలుచోట్ల ఈ కూటమి ప్రభుత్వం లో దివ్యాంగులు రోడ్డు పైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేయడం చూస్తున్నామని విమర్శించారు. ఇలా పలు దుర్మార్గమైన నిర్ణయాలు వలన ఈ కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో పలు చోట్ల అన్ని వర్గాల ప్రజలు ఎన్నో విషయాలపై కూటమి ప్రభుత్వం పై ఆందోళనలు, నిరసనలు చేయడాలు ఎక్కువగా ఉంటున్నాయి... ఇంత జరుగుతున్నా చంద్రబాబు నాయుడు నిమ్మకు నీరెత్తినట్లు ఏ మాత్రం పట్టించుకోవడంలేదు వాపోయారు.రాబోయే కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని ఆయన అన్నారు.



# రౌడీల ఆగడాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు

**ఆగష్టు 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి )** వైసీపీ అరాచక మూలాలతోనే తాజా పరిణామాలు అరాచక శక్తులను కూకటివేళ్లతో సహా పెకిలించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అవసరం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర వెనకున్న అసలు వ్యక్తులెవరో తేలాలి నెల్లూరులోని సరస్వతినగర్ లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డితో భేటీ అయిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోటంరెడ్డికి సంఘీభావం ప్రకటించి తాజా పరిణామాలపై చర్చించిన సోమిరెడ్డి మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చాలా దురదృష్టకరం. గత ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు కందుకూరు కలిపి 11 సీట్లు కోల్పోవడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది. రౌడీ గ్యాంగులు కుట్రలు చేస్తున్న ఘటనలను పోలీసులు, ఇంటిలిజెన్స్ సీరియస్ గా తీసుకోవాలి. సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు మా నాయకులపై దాడులకు తెగబడ్డారు. కావలిలో కావ్యా కృష్ణారెడ్డి హత్యకు డ్రోన్లు, కత్తులతో ప్లాన్ చేశారు. ఇప్పుడు నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎత్తేస్తామంటున్నారు. నిన్న వెలుగుజూసిన వీడియో పాతది కాదని, ఇటీవలే జరిగిన కుట్రగా తెలుస్తోంది. పోలీసులు కొంత గట్టిగా వ్యవహరించాల్సివుంది. క్రిమినల్స్ గుండెల్లో రైళ్లు పరిగెత్తాల చర్యలు ఉండాలి. కూటమి ప్రభుత్వంలోనూ వైసీపీ గ్యాంగులు చెలరేగిపోతుండటం సహించరాని విషయం. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లాలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను రంగంలోకి దించాలి. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు ప్లాన్ చేసిన వారి విషయంలో సీరియస్ గా చర్యలు తీసుకోవాలి .దాదాపు ఏడు, ఎనిమిది మంది వీడియోలో కనిపిస్తున్నారు. అసలు సూత్రధారులెవరు, ఆ రౌడీల వెనుక ఉన్న నేతలెవరో తేల్చాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటుతున్నా రౌడీ గ్యాంగుల కదలికలను పోలీసులు ఎందుకు కనిపెట్టలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ రెడ్డి నెల్లూరుకు వచ్చిన రోజు హెడ్ కానిస్టేబుల్ కాలు విరగ్గొట్టారు. గతంలో ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ చోటుచేసుకోలేదు.



వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు..జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు.రౌడీలను మూలాలతో సహా పెకిలించి నెల్లూరును ఎప్పటిలాగే ప్రశాంతంగా ఉంచాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. క్రిమినల్స్ పై చర్యలు తీసుకునే విషయంలో ప్రజాప్రతినిధులందరం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తాం. శ్రీధర్ రెడ్డికి ప్రాణాపాయముందని తెలిసిన వెంటనే ఆయనను అప్రమత్తం చేయడంతో పాటు అదనపు భద్రత కల్పించాల్సింది. జగన్ రెడ్డి సీఎం అయిన తెల్లారి నుంచే అన్నపూర్ణ లాంటి ఏపీని అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చారు..ఇప్పటికీ ఆ మూలాలు కొనసాగుతున్నాయి. అరాచకాలను మా కూటమి ప్రభుత్వం కానీ, చంద్రబాబు నాయుడు కానీ, పవన్ కళ్యాణ్ కానీ, బీజేపీ కానీ ప్రోత్సహించరు, మా చేతులు కట్టేసివున్నారనే విషయం నాలుగు రోజుల క్రితమే శ్రీధర్ రెడ్డి కూడా గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 50 మందికి పైగా అక్రమ కేసులతో జైళ్లకు పంపారు.ఇప్పుడు మేం తప్పు చేసిన వారిని మాత్రమే జైళ్లకు పంపించాలని పోలీసు అధికారులకు సూచిస్తున్నాం.

## వచ్చే నెల 6న గిరిజనుల కోసం ప్రత్యేక పిజిఆర్ఎస్

**– జిల్లా కలెక్టర్ ఆనంద్**



**ఆగస్టు 30 నెల్లూరుజిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** నెల్లూరుజిల్లా లో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లాలో పర్యటించిన మహిళా,శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి సూచనల మేరకు గిరిజనుల కోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయిలో పి జి ఆర్ ఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చేనెల 6న కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో గిరిజనుల సమస్యలను స్వీకరించి పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ విషయమై గిరిజనులందరికీ క్షేత్రస్థాయిలో తెలియజేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

## నెహ్రూ నగర్ వేలంపాటలో మండిపల్లి నిచ్చెల నాగిరెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 30( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూనగర్ నందు వినాయక నికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం లడ్డు వేలంపాట పడగా జానకిడు నాగ సాయి 55 వే లు పాడి దక్కించుకున్నాడు పంచ టవల్ సుంకర వెంకటరమణ 9300 వేలంపాట పాడి దక్కించుకున్నాడు కట్టమీద శ్రీనివాసులు చెరుకులు 6700 మొత్తం వినాయక వేలం పాట 71000 చేరడం విశేషం వినాయక నిమజ్జనం కారణంగా ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి తనయుడు నిచ్చల నాగిరెడ్డి పాల్గొని భక్తులకు అన్నం వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ , సోడి వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, ధన కుమార్ కావలి ఆంజనేయులు కట్టమీద ఆంజనేయులు సుంకర వెంకటరమణ జానా కీడు నాగసాయి, బాలు, గంటా సుదర్శన్, గణేష్, గంట నాగార్జున, ఉమాపతి, పొట్టి కాళ్ల వెంకటరమణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పామిడి పట్టణం నందు మట్కా జూదరులుఅరెస్ట్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు అనగా 30.08.2025 వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో పామిడి ఇన్స్పెక్టర్ సీఐ యుగంధర్ అయినకు రాబడిన సమాచారం మేరకు, గుత్తి రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 8 మంది వ్యక్తులు గుంపుగా కూర్చొని, రూపాయి పెట్టుబడికి 80 రూపాయలు ఇస్తామని చెప్పుతూ మట్కా చీటీలు రాయించుకుంటూ ఉండగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. ఆ సందర్భంలో నా సిబ్బంది శ్రీనివాసులు, రామ్ రాజు, రవీంద్ర, ఇమ్రాన్ ఖాన్, మద్దయ్య, ఆది నారాయణ ల సహకారంతో వారిని పట్టుకుని, వారి వద్ద నుండి ?1,13 ,900 నగదు మరియు మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నాము ఈ విషయపై పామిడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ కార్యదర్శి,వెల్దుర్తి కార్యదర్శి టి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు



**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి ఆగస్టు 30** సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ కూతురు(మోక్షిత) అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి రాజు, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిషన్న, నాయకులు చంటి, జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి..

## గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వండి

**తెలకపల్లి రవిను కోరిన కేపియస్ అధినేత శ్రీహర్ష**




**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 30** కర్నూలు జిల్లా ప్రజల చిరకాల స్వప్నం గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి కర్నూలు ప్రగతి సమితి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రముఖ విశ్లేషకులు, జర్నలిస్టు, మేధావులు తెలకపల్లి రవిను కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష కోరారు. శనివారం నగరానికి విచ్చేసిన తెలకపల్లి రవిను 19వ వార్డు యూటిఎఫ్ భవనంలో శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వెనుకబాటుతనం, ఉపాధి అవకాశాలు, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం తదితర సమస్యలను శ్రీహర్ష రవికి వివరించి, తమ ప్రాంత అభివృద్ధికి మద్దతు కోరారు.

# డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్ల ఆవిష్కరణ



అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ... ఈగల్ ఐజి శ్రీ ఆకే రవి కృష్ణ ఐపీఎస్ గారు



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 30 కర్నూలు జిల్లాలో** డ్రగ్స్ అనర్థాలపై , సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి. ప్రజలు, యువత ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కు తెలిజేయండి. డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈగల్ ఐజి శ్రీ ఆకే రవికృష్ణ ఐపియస్ గారు పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , దూపాడు దగ్గర ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి గారు ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై అవగాహన చేశారు.ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ గారు మాట్లాడుతూ... డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ' "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంత రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ రమాదేవి , అశోక గ్రూప్స్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ సి ఈ ఓ డా. హరికృష్ణ గారు, అశోక్ ఇంజనిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ . నవీన్ గారు , ఈగల్ టీం పోలీసు అధికారులు , సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# నెల్లూరు నడిబొడ్డున, గాంధీ బొమ్మ, పొగతోట, ట్రంకు రోడ్డు,





**ఆగస్టు 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి )** తదితర ప్రాంతాలలో విద్యుత్ హెచ్చుతగ్గులు నిరోధించడానికి కంటైనర్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్. పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం గాంధీ బొమ్మ 46 వ డివిజన్ వద్ద ఉన్న స్వతంత్ర పార్కులో నాలుగు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో ఏపీ ఎస్పీడీసీఎల్ సౌజన్యంతో నిర్మించనున్న కంటైనర్ సబ్స్టేషన్కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ నెల్లూరులో తొలిసారిగా కంటైనర్ సబ్స్టేషన్ను చేయడం జరిగిందని ఇది పూర్తిగా రిమోట్ ఆధారిత సబ్ స్టేషన్ అని తెలిపారు. మామూలుగా విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు సుమారుగా ఐదు నుంచి పది ఎకరాల వరకు స్థలము అవసరం ఉంటుందని అయితే సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ స్థలంలో కంటైనర్ సబ్ స్టేషన్కు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కంటైనర్ సబ్స్టేషన్కు కేవలం నాలుగు లేదా ఐదు సెంట్లు స్థలంలో రూపకల్పన చేయడం జరిగిందన్నారు. సుమారు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ హెచ్చుతగ్గులు లేకుండా నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. సబ్స్టేషన్ ద్వారా దాదాపు 5000 మంది వినియోగదారులకు ఉపయోగం కలుగునుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ విజయం వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో జనసేన బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ బసవి రమేష్ మృతి





**బద్వేల్ ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** 2014లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన పార్టీలో కార్యకర్త నుండి నియోజకవర్గ ఇన్చార్జి వరకు పార్టీలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని చెప్పడంలో సందేహం లేదు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేసేందుకు ఒక సైనికుడిగా పనిచేసిన ఆయన అకస్మాత్తుగా మృతి చెందడంతో జన సైనికులకు తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే బద్వేల్ నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బసవి రమేష్ బ్రెయిన్ స్ట్రోక్ తో శనివారం కడప నగరం రిమ్స్ లో మరణించారు. ఈనెల 26వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ రాగా ఆయనను అత్యవసరంగా హైదరాబాదులోని కిమ్స్ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఇక ఉపయోగం లేదన్న ఆస్పత్రి వర్గాలు హైదరాబాదు నుండి కడప రిమ్స్ కు తీసుకురాగా రిమ్స్ లో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 4 గంటలకు మృతి చెందారు. బసవి రమేష్ మృతదేహాన్ని బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు శ్రీకృష్ణదేవరాయ నగర్ లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చి ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబీకులు తెలియజేశారు.చిన్న వయసులోనే కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడం బాధాకరమని బసవి రమేష్ మృతి పట్ల బద్వేల్ నియోజకవర్గం లోని జనసైనికులు, కూటమి నాయకులు సంతాపం తెలిపారు. పవన్ కళ్యాణ్ అంటే ఎనలేని అభిమానం.. ఆ అభిమానంతో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో చురుగ్గా పాల్గొనేవారు. జనసేన కార్యకర్త నుండి నియోజకవర్గ ఇన్చార్జి వరకు అంచలంచెలుగా ఎదిగి ఇంతలోనే చిన్న వయసులోనే మృతి చెందడం జనసేన కార్యకర్తలు కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. జనసేన పార్టీ తరఫున జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన రమేష్ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరఫున వారి కుటుంబానికి ఎంతవరకు సహాయ సహకారాలు అందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ ఆగస్టు 30 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎరువుల కొరత కారణంగా రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన పెద్ద మొత్తంలో ఎరువులను రాష్ట్రానికి రప్పించిందని తెలిపారు. ఏవో జోకా అమృత, వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు సకాలంలో చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆమె చెప్పారు.రైతు కష్టానికి అండగా నిలబడటం కూటమి ప్రభుత్వ కర్తవ్యమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ సరిపడా ఎరువులు అందేలా నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఎమ్మెల్యే సత్యప్రభ రైతులకు తెలిపారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ,సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, పంటలకు గిట్టుబాటు ధర వంటి అనేక అంశాల్లో రైతులకు అండగా ఉందని, భవిష్యత్తులో మరింత బలమైన సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యప్రభ, కూటమి శ్రేణులు మిరియాల శ్రీను,అడ్డాల త్రిమూర్తులు, గొంతిన సురేష్, కొమ్ముల కన్నబాబు,అమరాది వెంకటరావు, పంది దొరబాబు, రామకుర్తి కామేష్, కరణం సుబ్రహ్మణ్యం,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేడీ డాన్ నిడిగుంట అరుణకు ముగిసిన మూడు రోజుల పోలీస్ కస్టడీ



**ఆగష్టు 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి.)** ఈ రోజు స్వయంగా అరుణను విచారించిన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పలు కీలక సమాచారం పై పోలీసులకు స్పష్టత విచారణ నివేదిక పై పూర్తిగా గోప్యత అరుణ విచారణ లో పోలీసులు ఎలాంటి సమాచారం సేకరించారు అనే దానిపై సామాన్య ప్రజలకు క్యూరియాసిటి.. బాధితులు కు ఆనందం, భాగస్వామ్యులకు శిరోభారం వైద్య పరీక్షలు అనంతరం ఒంగోలు జైలుకు అరుణ..

## వినాయక నవరాత్రి మహోత్సవాల్లో ఘనంగా పసుపు కుంకుమ పూజలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీ లో పసుపు కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితుల వేద మంత్రోర్చనలతో గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించే వినాయకుడిని పసుపు కుంకుమలతో పూజించడం ద్వారా కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా పొన్నాడ రిషిశ్వరరావు

– మాజీ స్పీకర్ తమ్మినేనిను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన పొన్నాడ



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన పొన్నాడ రిషిశ్వరరావు మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ను ఆమదాలవలసలో ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు . ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం ను దుశాలువతో సత్కరించారు. పొన్నాడ రిషిశ్వరరావు కి తమ్మినేని అభినందనలు తెలిపారు.అదేవిధంగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా పార్టీ కోసం కష్టపడాలని ఆయన కోరారు.

## పామిడి పట్టణం నందు మట్కా జూదరులుఅరెస్ట్




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి** ఈరోజు అనగా 30.08.2025 వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో పామిడి ఇన్స్పెక్టర్ సీఐ యుగంధర్ అయినకు రాబడిన సమాచారం మేరకు, గుత్తి రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 8 మంది వ్యక్తులు గుంపుగా కూర్చొని, రూపాయి పెట్టుబడికి 80 రూపాయలు ఇస్తామని చెప్పుతూ మట్కా చీటీలు రాయించుకుంటూ ఉండగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. ఆ సందర్భంలో నా సిబ్బంది శ్రీనివాసులు, రామ్ రాజు, రవీంద్ర, ఇమ్రాన్ ఖాన్, మద్దయ్య, ఆది నారాయణ ల సహకారంతో వారిని పట్టుకుని, వారి వద్ద నుండి ?1,13 ,900 నగదు మరియు మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నాము ఈ విషయపై పామిడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది

## చిన్నశంకర్లపూడి గ్రామంలో మురళిరాజు పర్యటన

పిల్లా చిన్న కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**కాకినాడ ఆగస్టు 30 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామంలో ఎంపీటీసీ పిల్లా చిన్న తల్లి మణిమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు చిన్న ధైర్యం చెప్పి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కుటుంబానికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో చిన్నశంకర్లపూడి సర్పంచ్ ఏపూరి రామారావు గారు ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి గారు,కోన బాబ్జి గారు,దాడి పుత్తయ్య గారు,దెందుకూరి హరిరాజు గారు,భాస్కర్ గారు, తిమ్మిశెట్టి రాజా గారు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

**ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు**



**గోదావరిఖని :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారుమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మినా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్స వాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు?తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తధ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


# యూరియా కొరత..ఆందోళన

# అసెంబ్లీ ముట్టడి.. అరెస్ట్.. ఉద్రిక్తత



**హైదరాబాద్ :** లంగాణలో యూరియా రాజకీయం మరింత రాజుకుంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమైన రోజునే అధికార ప్రతిపక్షాల మధ్య వాతావరణం హీటెక్కింది. తొలిరోజు అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత నేతలంతా వ్యవసాయ కమిషనర్ వద్దకు వెళ్లారు. అక్కడ కమిషనర్‌తో మాట్లాడారు. యూరియా కొరతతీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. ఎప్పటి లోపు యూరియా కొరత తీరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. అప్పటి వరకు కమిషన్ కార్యాలయంలోనే ఉంటామి స్పష్టం చేశారు. కమిషనర్‌కు కాసేపు సమయం ఇచ్చారు. అయినా వారి నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కార్యాలయం ఎదుటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలంతా బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. గణపతి బప్పా మోరియా... రైతులకు కావాలి యూరియా అంటూ నినదించారు. పోలీసులు రంగప్రవేశం చేసి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఇతర నేతలతో చర్చించారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. పోలీసుల మాటలను గులాబీ నేతలు లెక్క చేయలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదుల చేయడం ఆపలేదు. దీంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నించారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నేతలను బలవంతంగా తరలించేందుకు పోలీసుల చేసిన ప్రయత్నం ఉద్రిక్తతకు దారి తీసింది. అయినా సరే అతికష్టమ్మీద వారిని వాహనాల్లోకి ఎక్కించి తరలించారు. వ్యవసాయ కమిషన్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలను తరలిస్తున్న టైంలో సచివాలయం వద్దకు వచ్చేసరికి వారి వాహనం ఆగిపోయింది. వెంటనే హరీష్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు వాహనాలు దిగిపోయారు. పక్కనే ఉన్న సచివాలయ ముట్టడికి వెళ్లారు. ప్రధాన కార్యదర్శిని కలిసేందుకు యత్నించారు. సచివాలయం భద్రతా సిబ్బంది వారిని లోపలికి పంపించేందుకు నిరాకరించారు. మళ్లీ అక్కడకు వచ్చిన పోలీసులు వారిని తరలించేందుకు యత్నించారు. అక్కడ కూడా కాసేపు ఉద్రిక్తత నెలకొంది. మొత్తానికి అక్కడ కూడా అతి కష్టమ్మీద నేతలను మరోసారి అదుపులోకి తీసుకొని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఇలా హైడ్రామా మధ్య బీఆర్ఎస్ నేతల యూరియా ధర్నా సాగింది. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, కేటీర్. ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే ఇలాంటి సమస్య వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, రైతుల సమస్యలు తప్ప అన్నింటిపై చర్చిస్తోందని ఆరోపించారు. అందుకే ఈ కాంగ్రెస్ పాలన వద్దురా అని ప్రజలు అంటున్నారని అభిప్రాయపడుతున్నారు.ఃఖీూ నేతల యూరియా ఆందోళన కార్యక్రమం కపట నాటకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమా? లేక కేంద్ర ప్రభుత్వమా కారణమేదో తెలియదా అని ప్రశ్నించారు. రైతుల ముసుగులో ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అని అనుమానం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం చేస్తున్నారని మండిపడ్డారు. జియో పాలిటిక్స్ వల్ల ,దేశీయ ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు.యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వం పై ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మర్చిపోతే ఎలా అని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై శాపనార్థాలు ఏంటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణ కు యూరియా పంపిణీ చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని అభిప్రాయపడ్డారు.

## బాలాపూర్‌ని దర్శించుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్ :** బాలాపూర్ గణ నాధుడు నీ దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి , అందేలా శ్రీరాములు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జీ, రామచందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీరితో పాటు బీజేపీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు బాలాపూర్ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి గణ నాధుడు దర్శింప చేశారు శాలువ తో సన్మానించారు. ప్రహ్లాద్ జోషి మీడియా తో మాట్లాడుతూ సిద్ధ రామయ్య నే అన్నారు 1991లో బీజేపీ చీటింగ్ చేసి అధికారం లోకి వచ్చారు అని అనటం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు రాలేదు , హిమాచల్ లో గెలిచాం, జార్ఖండ్ లో గెలిచాం. సనాతన ధర్మాన్ని కాపాడితే వస్తాము , కాంగ్రెస్ ప్రధాన మంత్రి తల్లి గారి గురించి చెప్పటం మేము ఖండిస్తున్నాం ఆమె తల్లి గురించి అణిచితి వ్యాఖ్యలు చేయటం సమాజసం కాదు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ క్షమాపణ కోరాలి అని అన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించినందుకు వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై సస్పెన్షన్ వేటు



**మేడ్చల్ :** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 26న అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబరేటరీ, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవు లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ ఉమా గౌరీ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేశారు.

## స్టంట్ రాజకీయాలు చేస్తోన్న కాంగ్రెస్

**రంగారెడ్డి :** కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికల స్టంట్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు బీఆరెస్స్ నాయకుడు వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.పంటల సాగే లక్ష్యంగా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని...తెలంగాణ ఏర్పడ్డాక 3 రెట్లు అధికంగా వరి సాగు జరిగిందని మహేష్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీరందించేలా కేసీఆర్ ప్రణాళికలు సద్దం చేసి దాదాపు నాలుగు రిజార్వాయిర్ లు పూర్తి చేశారని పేర్కొన్నారు. లక్ష్మీ దేవిపల్లి రిజార్వాయిర్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించొద్దని కాంగ్రెస్ నాయకులు కేసులు వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళైనా ఒక ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి ఎత్తలేరని ...ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయని ప్రాజెక్టుల రాగం తీస్తున్నారని ఎద్దేవా చేశారు. రద్దు చేసిన ఉద్దండపూర్ మళ్ళీ పునరుద్దరిస్తే లక్ష్మీ దేవి పల్లి రిజర్వాయర్ కంటే ఎక్కువ లాభం జరుగుతుందన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన



**బాపట్ల ఆగస్టు 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం నాడు విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ అధ్యక్షతన, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓ.ఎస్.ఎ డాక్టర్ బ్లెస్సి సాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అతిథిగా ముఖ్య అతిథిగా బాపట్ల క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ జగదీష్ నాయక్ ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ అహ్మద్ జానీ హాజరయ్యారు.అసోసియేట్ డీన్ డాక్టర్ సర్దార్ బేగ్ మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ బానిసలు కాకుండా ఉండేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశాం అని తెలిపారు.డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎల్లప్పుడూ సానుకూల ఆలోచనలు కలిగి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. డ్రగ్స్ ద్వారా అక్రమంగా సంపాదించడం తప్పు మార్గం అని ఆయన సూచించారు.సిఐ అహ్మద్ జాని మాట్లాడుతూ,ఈగల్ కార్యకలాపాలను వివరించారు. డ్రగ్స్ వద్దు బ్రో, నో డ్రగ్స్, నో టెన్షన్ అనే నినాదాలతో విద్యార్థులకు సందేశం ఇచ్చారు. చిన్న వయసులోనే డ్రగ్స్ అలవాటు వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని హెచ్చరించారు.కార్యక్రమంలో విద్యార్థులచే డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా శక్తీ యాప్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ ఎస్ఐ చంద్రావతి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్, టీచింగ్ అసోసియేట్స్, బోధనబోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్దేపల్లి కళాశాలలో ఎంటర్ప్రెన్యూర్ అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు.



**పోడూరు, ఆగస్టు 30,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి పాలకొల్లు నందు శనివారం వాణిజ్య విభాగం, ఐక్యూ ఏసీ మరియు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ తరుపున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షతన చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ ఫర్ స్టూడెంట్స్ అండ్ ఫ్యాకల్టీస్ ఎర్లీ స్టేజ్ ఎంటర్ప్రెన్యూర్ అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ ఎన్. ఉదయభాస్కర్ విచ్చేసి స్టార్ట్ అప్స్ ద్వారా నూతన వ్యవస్థాపకులుగా ఏ విధంగా ఎదగాలి, వ్యవస్థాపకుడికి ఉండవలసిన లక్షణాలు, వ్యవస్థాపకులు స్థానికంగా ఉన్నటువంటి వనరుల ద్వారా అవకాశాలను ఏ విధంగా అందుపుచ్చుకోవచ్చుఅనే అంశం పైన,ప్రస్తుత కాలంలో వ్యవస్థాపకులు ఎదుర్కొంటున్నటువంటి సవాళ్లు వారికి ఉన్నటువంటి అవకాశాలను గురించి విద్యార్థినీ విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించారు . అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు ఏపీ సీసీఈ వారి ఉత్తర్వుల మేరకు ఆవిష్కాంధ్ర కార్యక్రమాన్ని ఇనాగరేషన్ చేసి వాటిలో భాగంగా వన్ కామన్ లెసన్ ఆన్ ఇన్నోవేషన్ స్టార్టప్స్ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఐసిఐ ప్రెసిడెంట్ టి.కృష్ణ, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఇంచార్జ్ మరియు ఐఐసి వైస్ ప్రెసిడెంట్ కె.భద్రాచలం,ఐఐసి కన్వీనర్ డా ఎం.రామకృష్ణ,ఐఐసీ మెంబర్ డా వి. విజయలక్ష్మి ,అకాడమిక్ కోఆర్డినేటర్ డా వి.యామిని వాణిజ్య అధ్యాపకులు పి.దుర్గేశ్వరి, బి. ఆశాజ్యోతి, డి.మన్మధరావు, కె.స్వర్ణలత, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. ఉషారాణి, డాక్టర్ బి.వెంకటస్వామి, పి.శ్రీనివాసరావు, సిహెచ్. రవికుమార్, వి.రమేష్, జి.మహేశ్ ,కె.రోహిత్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ::

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.**

**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్. నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు.అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోపీనాథ్‌కు అసెంబ్లీ నివాళి

**హైదరాబాద్ :** దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం

## బిజినెస్

### ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్



అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.

### ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు..
### ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్




ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ సంవత్సరం సేల్‌ను గతేడాది కంటే పెద్ద ఎత్తున నిర్వహించాలని కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఏ ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్ ఉంటుంది అనే వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించలేదు. ఈ సేల్ సాధారణంగా ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ సమయాల్లో జరుగుతుంది. ఈ సేల్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆపిల్ ఐఫోన్‌లపై లభించే ఆఫర్లు. ఈ సంవత్సరం విడుదలైన ఐఫోన్ 16 సిరీస్ ధర భారీగా తగ్గుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ 16 బేసిక్ వేరియంట్‌ను రూ. 49,999కి కొనుగోలు చేయవచ్చని ట్విట్టర్, రెడ్డిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల స్టాక్‌ను క్లియర్ చేయడానికి కూడా మంచి ఆఫర్లను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 సిరీస్పై కూడా భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విడుదల కానున్న శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మోడల్‌ను కూడా ఈ సేల్‌లో మంచి ధరకు కొనుగోలు చేయవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

# భారత్‌లో జపాన్ పెట్టుబడుల సునామీ..
# ఖనిజ వనరులపై కుదిరిన ఒప్పందం



జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్–జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్–జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం(ఆగస్టు 29) భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం–జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం–పరిశ్రమల మంత్రిత్వ శాఖతో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభిం చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## వచ్చే ఏడాది జియో ఐపీఓ




అందరూ ఎదురుచూస్తున్న, భారత చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా చెబుతున్న రిలయన్స్ జియో పబ్లిక్ ఇష్యూ వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే రానుందని రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్) అధిపతి ముకేశ్ అంబానీ స్పష్టం చేశారు. ఐపీఓ కోసం జియో అన్ని విధాలా సిద్ధమవుతోందన్నారు. ఇన్వెస్టర్లకు ఇది అత్యంత ఆకర్షణీయ అవకాశంగా ఉండగలదని శుక్రవారం జరిగిన ఆర్ఐఎల్ వార్షిక సమావేశంలో పేర్కొన్నారు. 2027 కల్లా ఎబిటాను 2022 నాటి రూ.1.25 లక్షల కోట్ల నుంచి రెట్టింపు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రూప్‌నకు సంబంధించిన పలు అంశాలను వాటాదార్లతో పంచుకున్నారు. మెటా, గూగుల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఏఐ అనుబంధ సంస్థ 'రిలయన్స్ ఇంటలిజెన్స్'ను ఏర్పాటు చేయనున్నట్లు ముకేశ్ ప్రకటించారు. ప్రతీ ఒక్కరికీ, ప్రతీ చోటకు ఏఐని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కంపెనీ ఏఐ రెడీ డేటా సెంటర్లను గిగావాట్ పరిమాణంలో నిర్మించనుందని తెలిపారు. భారత్‌కు తదుపరి తరం ఏఐ మౌలిక వసతులను, ఏఐ సేవలను, ఏఐ నిపుణులను అందించడమే రిలయన్స్ ఇంటలిజెన్స్ లక్ష్యాలని స్పష్టం చేశారు. ఆర్ఐఎల్, మెటా కలిసి రూ.855 కోట్ల ప్రాథమిక పెట్టుబడులతో ఒక ఏఐ సంయుక్త సంస్థ(70:30)ను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ రెడీ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి గూగుల్‌తోనూ ఆర్ఐఎల్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. 50 కోట్లకు పైగా వినియోగదారులున్న జియోలో ఎంత మేర వాటా విక్రయం ఉంటుందన్నదనీ ముకేశ్ వెల్లడించనప్పటికీ 10% వాటా అమ్మవచ్చన్న వార్తలున్నాయి. ఆర్ఐఎల్‌కు ప్రస్తుతం జియోప్లాట్‌ఫామ్స్‌లో 66.3% వాటా ఉండగా, ఫేస్‌బుక్‌కు 10%, గూగుల్‌కు 7.7% వాటాలున్నాయి. జియో విలువ 136–154 బి. డాలర్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఐపీఓకు వచ్చాక ప్రపంచంలోనే అతిపెద్ద ఆరో టెలికాం కంపెనీగా మారే అవకాశం ఉంది. 2019లో తొలిసారిగా జియో ఐపీఓ గురించి ముకేశ్ ప్రస్తావించారు. 2030 కల్లా 5జీ నుంచి 6జీకి వినియోగదార్లను తీసుకెళతామన్నారు. స్వచ్ఛ ఇంధన వ్యాపారంలో కంపెనీ దూకుడుగా వ్యవహరించనుంది. 2026లో ఒక మెగా బ్యాటరీ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. సింగపూర్ పరిమణంతో పోలిస్తే మూడింతలుండే ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టునూ తీసుకురానున్నారు. 2032 కల్లా 3 మిలియన్ టన్నుల హరిత హైడ్రోజన్ సామర్థ్యాన్ని లక్ష్యంగా కంపెనీ పెట్టుకుంది. సౌర, బ్యాటరీ స్టోరేజీ, హైడ్రోజన్.. ఇలా స్వచ్ఛ ఇంధన వ్యవస్థనంతా ఒక గొడుగు కిందకు తీసుకురానున్నట్లు ముకేశ్ తెలిపారు. జామ్‌నగర్‌ను 'కొత్త రిలయన్స్, సరికొత్త భారత్'కు ముఖచిత్రంగా మారుస్తామన్నారు.

# వైభవ్ ఆయుశ్ మాత్రే..
# అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!



భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా ఇద్దరు యువ ఆటగాళ్ల పేర్లు మారుమ్రోగిపోతున్నాయి. ఒకరు వైభవ్ సూర్యవంశీ మరొకరు ఆయుశ్ మాత్రే. ఐపీఎల్–2025 సందర్భంగా అరంగేట్రం చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. రాజస్తాన్ రాయల్స్ తరపున సత్తా చాటాడు.

**చిచ్చర పిడుగు**

కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. అత్యంత పిన్న వయసులో క్యాష్ రిచ్‌లీగ్‌లో శతక్కొట్టిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు వైభవ్. సంజూ శాంసన్ గైర్హాజరీలో రాయల్స్ ఓపెనర్‌గా రాణించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్‌లో అడుగుపెట్టి.. అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

**ఆయుశ్ ధనాధన్**

ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆయుశ్ ఏడు ఇన్నింగ్స్‌ఆడి 240 పరుగులు సాధించాడు. ఇందులో ఓ భారీ హాఫ్ సెంచరీ (94) ఉంది. శతకం చేసే అవకాశం చేజారినా అద్భుత ప్రదర్శనతో ఆయుశ్ ఆకట్టుకున్నాడంటూ అతడిపై ప్రశంసలు కురిశాయి.

**ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన వైభవ్**

ఇక ఐపీఎల్ తర్వాత ఈ ఇద్దరూ భారత్ అండర్–19 క్రికెట్ తరఫునా దుమ్ములేపారు. ఆయుశ్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా వైభవ్ యూత్ వన్డేల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఇందులో ఓ ఫాస్టెస్ట్ సెంచరీ (52 బంతుల్లో) కూడా ఉండటం విశేషం.

**సెంచరీతో చెలరేగిన కెప్టెన్**

మరోవైపు.. ఇంగ్లండ్‌తో అనధికారిక టెస్టు సిరీస్‌లో ఆయుశ్ సెంచరీతో అలరించాడు. ఇలా ఈ ఇద్దరూ ఇంగ్లండ్ టూర్‌లోనూ సత్తా చాటి తమను తాము మరోసారి నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వైభవ్, ఆయుశ్‌ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

**అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!**

శుభంకర్ మిశ్రాతో మాట్లాడుతున్న క్రమంలో.. 'వైభవ్– ఆయుశ్.. ఈ ఇద్దరిలో ఎవరు ముందుగా టీమిండియాలోకి వస్తారు?' అనే ప్రశ్న రైనాకు ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "కచ్చితంగా వైభవ్ సూర్యవంశీనే. ఏమాత్రం భయం లేకుండా.. దూకుడుగా ఆడే అతడి శైలి భిన్నంగా ఉంటుంది. తొలుత ఐపీఎల్‌లో.. తర్వాత ఇంగ్లండ్‌లో యూత్ వన్డేలో అతడు శతకాలు బాదాడు. బిహారీలు ఇలాగే ఉంటారు. బిహార్ నుంచి వచ్చేవాళ్లు అందరికంటే ఓ అడుగు ముందే ఉంటారు. నిజానికి వైభవ్ రాకమునుపు సమస్తిపూర్ అనే గ్రామం ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఆ గ్రామం నుంచి వచ్చిన వైభవ్ సత్తా ఏమిటో ప్రపంచం చూస్తోంది. ఇలాంటి ప్లేయర్లు శతాబ్దానికి ఒక్కరే ఉంటారు. రిషభ్ పంత్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్.. పదిహేడేళ్ల ఆయుశ్ మాత్రే.. ఇలా ఎవరికి వారే ప్రత్యేకం. ఆయుశ్ కూడా తొలి మ్యాచ్ నుంచే ఆకట్టుకున్నాడు" అని సురేశ్ రైనా పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి..
### వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21–12, 21–19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్–చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీడ్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్
# 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరపున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.




# రక్తంతో నిండిపోయిన 'భాగీ 4' ట్రైలర్

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీలో 'భాగీ' నుంచి వస్తోన్న మూడో సినిమా 'భాగీ4'. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇందులో టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్నారు. హర్నాజ్ కౌర్ సంధూ, పంజాబీ బ్యూటీ సోనమ్ ప్రీత్ బజ్వా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సీక్వెల్స్ నుంచి మూడు చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు నాలుగో చిత్రం రానుంది. తెలుగులో భీమా చిత్రంతో దగ్గరైన దర్శకుడు ఎ. హర్ష ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్ 5న విడుదల కానున్న ఈ మూవీలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించారు. 'భాగీ' తొలి భాగంలో జంటగా నటించిన టైగర్, శ్రద్ధా 'భాగీ 3'లో మళ్లీ కలిసి నటించారు. 'భాగీ 2'లో హీరోయిన్‌గా నటించిన దిశా పటానీ కనిపించింది. అయితే, వీరిలో ఎవరూ భాగీ-4లో లేరు.



# కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ క్రేజ్ మామూలుగా లేదుగా..!



# హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ.. హీరోయిన్‌గా కూలీ భామ!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్. లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# 'ఘాటీ' సెన్సార్ పూర్తి.. సినిమాకు హైలైట్ ఇదేనట



అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఘాటీ.. భారీ అంచనాలతో సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో అనుష్క నెవర్ బిఫోర్ అనేలా దుమ్మురేపింది అంటూ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి వయొలెన్స్ చిత్రంగా క్రిష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మించాయి. ఘాటీ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డ్ జారీ చేసింది. ఈ మూవీ 2గంటల 37నిమిషాల నిడివి ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఏడుకు పైగా భారీ యాక్షన్ సీన్స్ ఈ చిత్రంలో ఉన్నాయని సమాచారం. అందులో అనుష్క ఇరగదీసిందని చెప్పుకొస్తున్నారు. ఈ సినిమాకు ఇవే ప్రధాన బలం అంటూ సమాచారం. వాటిని థియేటర్స్‌లో చూసిన వారు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని టాక్ వస్తుంది. గంజాయి సరఫరా చేసే పాత్రలో అనుష్క రస్టిక్ పర్ఫార్మెన్స్‌తో ఇరగదీసిందని చెప్పవచ్చు. ట్రైలర్‌లో వినిపించిన ఒక డైలాగ్ 'సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దూగానీ' సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అయింది. సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com